## క్లుప్తంగా

### నూతన కార్యవర్గం

చొప్పదండి: మండలంలోని ఆర్నకొండ గ్రామ శాలివాహన సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మహేశ్, గౌరవ అధ్యక్షుడిగా రవి, కోశాధికారిగా కరుణాకర్, సభ్యులుగా శ్రీనివాస్, గంగమల్లు, గంగయ్య, మహేశ్, గంగాధర రమేశ్, విలాసాగరం భూమయ్య ఎన్నికయ్యారు.

### నేడు రైతు నేస్తం

హుజూరాబాద్: పట్టణ శివారులోని దమ్మక్కపేట రైతువేదికలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించనున్నామని ఏడీఏ సునీత సోమవారం ప్రకటనలో తెలిపారు. అధిక సాంద్రతతో పత్తి సాగు సూచనలు, సలహాల గూర్చి తెలుసుకునేందుకు రైతులు నేరుగా శాస్త్రవేత్తలతో మాట్లాడవచ్చని, రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

### మండల సభ వాయిదా


సమావేశానికి హాజరైన ఎంపీడీవో, తహసీల్దార్

గన్నేరువరం: మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించాల్సిన మండల సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా వేశామని ఎంపీడీవో శంకర్ తెలిపారు. సమావేశానికి తహసీల్దార్ భిక్షపతి, ఆయాశాఖలకు చెందిన అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### సుందరగిరి ఆటో యూనియన్ కార్యవర్గం


యూనియన్ నూతన కార్యవర్గ సభ్యులు

చిగురుమామిడి: మండలంలోని సుందరగిరి గ్రామ ఆటోయూనియన్ కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నాంపల్లి సురేశ్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షునిగా బొల్లి రాజయ్య, కోశాధికారిగా ఎనగందుల లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులుగా మారుపాక తిరుపతి, కక్కెర్ల కృష్ణ, కాశవేని శ్రీనివాస్, కుంభం రమేశ్, పెసరి నాగార్జున, గందె రమేశ్, పెసరి శ్రీనివాస్, ఎనగందుల సదానందం, గిరవేని రవి, దారవేణి రవి, పుట్ట రవీందర్ ఎన్నికయ్యారు. ఆటోడ్రైవర్ల సమస్యలను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని అధ్యక్షుడు సురేశ్ అన్నారు.

### మిషన్ భగీరథ యాప్‌పై శిక్షణ


గన్నేరువరం: మాట్లాడుతున్న ఎంపీడీవో శంకర్

రామడుగు: ఎంపీడీవో సమావేశహాల్‌లో మిషన్ భగీరథ యాప్‌పై పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఫీల్డ్‌అసిస్టెంట్స్, కారోబార్లు, వీఏవోలకు సోమవారం శిక్షణ ఇచ్చారు. గ్రామాలలో సమగ్ర సర్వే చేయాలని ఎంపీపీ జవ్వాజీ హరీశ్, ఎంపీడీవో రాజేశ్వరీ సూచించారు. ఎంపీవో రాజశేఖర్‌రెడ్డి, ఎస్‌బీఎం జిల్లా ట్రైనీ వేణు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుధారాణి పలువురు పాల్గొన్నారు.

వీణవంక: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీధర్ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులకు అవగాహన కల్పించారు. సర్వే చేసే విధానంపై టీవోటీ ట్రైనర్ రమేశ్ పలు సూచనలు చేశారు. ఎంపీవో ప్రభాకర్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఐకేపీ సిబ్బంది. ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

గన్నేరువరం: మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తిమ్మాపూర్ మండల ఎంపీవో కిరణ్‌కుమార్ శిక్షణ ఇచ్చారు. ఎంపీడీవో శంకర్ మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలోని ఇంటింటికి వెళ్లి మిషన్ భగీరథ పథకం పరిశీలించడంతో పాటు సంబంధిత వ్యక్తుల వివరాలను యాప్‌లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ డీఈ సూర్యప్రకాశ్, ఎంపీవో నర్సింహారెడ్డి, ఐకేపీ ఏపీఎం లావణ్య, పంచాయతీ కార్యదర్శులు, వీవోఏలు, అంగన్‌వాడీ టీచర్లు, కారోబార్లు, పీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో శిక్షణ ఇచ్చారు. కరీంనగర్ ఎంపీవో జగన్మోహన్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీవాణి, ఎంపీవో బషీరొద్దీన్ పాల్గొన్నారు.

మానకొండూర్: గ్రామాల్లో ఇంటింటా సర్వే చేయాలనిఎంపీవో రాజేశ్వరావు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో సర్వేపై అవగాహన కల్పించారు. గడువులోగా సర్వే పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, కార్యదర్శులు, కారోబార్లు, గ్రామైఖ్య సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# మళ్లీ ఇబ్బందులు పడాల్సిందే..

- వర్షాకాలంలో గుంతలు, బురదమయంగా వంకాయగూడెం–కేశవపట్నం రోడ్డు
- చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోందని వాపోతున్న రైతులు, ప్రజలు
- కేంద్ర నిధులతో బీటీ రోడ్డుగా మారుస్తారని రెండేళ్లుగా ఎదురుచూపు


వంకాయగూడెం–కేశవపట్నం మట్టి రోడ్డు రెండేళ్లుగా ఎదురుచూపు

శంకరపట్నం: మండలంలోని వంకాయగూడెం–కేశవపట్నం అంతర్గత రోడ్డుకు మోక్షం ఎప్పుడు లభిస్తుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. వంకాయగూడెం గ్రామానికి చెందిన రైతులతోపాటు కేశవపట్నం రైతులు దారి గుండా నిత్యం వ్యవసాయ బావుల వద్దకు వెళ్తుంటారు. రైతులతో పాటు రెవెన్యూ, మండల పరిషత్, వ్యవసాయ కార్యాలయంలో వివిధ పనుల కోసం వంకాయగూడెం గ్రామ ప్రజలతోపాటు రైతులు నిత్యం వాహనాలు, సైకిళ్లపై వెళ్తుంటారు. వర్షాకాలం వచ్చిందంటే మట్టిరోడ్డు గుంతలమయంగా మారడంతోపాటు బురదతో నరకయాతన అనుభవిస్తున్నారు. వర్షాకాలంలో ఆయా కార్యాలయాలకు చుట్టూ తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి వస్తోందని వాపోతున్నారు. బీటీ రోడ్డు నిర్మాణం జరుగుతుందని గతంలో అధికారులు వెల్లడించినప్పటికీ ఇప్పటివరకు అది నెరవేరడం లేదు.

కేంద్ర నిధులతో బీటీ రోడ్డు నిర్మాణం జరుగుతుందని గతంలో అధికారులు ప్రతిపాదనలు తయారు చేశారు. రోడ్డు నిర్మిస్తే తమకు ఇబ్బందులు తీరుతాయని రైతులతో పాటు ప్రజలు ఆనందం వ్యక్తం చేసినప్పటికీ వారి ఆశలు ఆడియాశలయ్యాయి. సైదాపూర్ మండలం ఎగ్లాస్పూర్ మీదుగా శంకరపట్నం మండలం కేశవపట్నం అనుబంధ గ్రామం పాపయ్య పల్లె మీదుగా ప్రభుత్వ కార్యాలయాలను కలుపుతూ వంకాయగూడెం రోడ్డు నిర్మాణం జరుగుతుందని చెప్పి రెండేళ్లు గడిచినా నిధులు మంజూరు కాలేదు. అధికారుల ప్రతిపాదనలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయి. మళ్లీ ఈ వర్షాకాలంలో ఇబ్బందులు పడాల్సిందేనని ఆందోళన చెందుతున్నారు. వివరాలకు సంబంధితశాఖ అధికారులను సంప్రదించగా పంచాయతీరాజ్ ఏఈ జనార్దన్ పదోన్నతిపై మంథనికి వెళ్లారు. డీఈ వెంకటేశం ఇటీవల ఉద్యోగ విరమణపొందారు.

### తిప్పలు పడుతున్నాం



వర్షాకాలం వచ్చింది.. మళ్లీ ఇబ్బందులు పడాల్సిందే. వర్షాలకు బురద, గుంతలమయంగా మారుతుండటంతో రాకపోకలకు తిప్పలు పడుతున్నాం. కేంద్ర ప్రభుత్వ నిధులతో రోడ్డు నిర్మిస్తారని అధికారులు రెండేళ్ల క్రితం కొలతలు వేస్తే ఎంతో సంతోషపడ్డాం. ఎదురుచూపులే తప్పా రోడ్డు నిర్మాణం మాత్రం జరగటం లేదు.

– చిలువేరు వీరాస్వామి, రైతు, వంకాయగూడెం

### నడుచుకుంటూ వెళ్లలేం



మట్టిరోడ్డును బీటీ రోడ్డుగా చేస్తే ఇబ్బందులు తీరుతాయి. వానాకాలంలో పొలం కాడికి వెళ్లేందుకు బైక్‌పై కాకుండా నడుచుకుంటూ వెళ్లడానికి కూడా తంటాలుపడుతున్నాం. బీటీరోడ్డుగా మారుస్తామని అధికారులు రెండేళ్లుగా చెబుతున్నారు. ఆ దిశగా చర్యలు చేపట్టి మా ఇబ్బందులు తీర్చాలని కోరుతున్నాం.

– పైడిపల్లి కొమురయ్య, రైతు, వంకాయగూడెం

### ఎంపీడీవో ఆఫీస్‌కు జనం క్యూ



శంకరపట్నం: ప్రజాపాలన దరఖాస్తులు సమర్పించేందుకు సోమవారం ఎంపీడీవో కార్యాలయానికి జనం క్యూ కట్టారు. వంట గ్యాస్ సబ్సిడీ , 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ పొందడానికి ప్రజలు అధికారులకు దరఖాస్తులు అందించారు. ఇటీవల పార్లమెంట్ ఎన్నికల కోడ్‌తో అధికారులు దరఖాస్తులు స్వీకరించలేదు.

### పనుల పరిశీలన



రామడుగు: మండలంలోని లక్ష్మీపూర్, దేశరాజ్‌పల్లి గ్రామాల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను సోమవారం జిల్లా విద్యాధికారి జనార్దన్‌రావు పరిశీలించారు. విద్యార్థులు నీరు తాగేందుకు ఏర్పాటు చేస్తున్న డ్రింకింగ్ వాటర్‌ప్లాట్ ఫామ్ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో వేణుకుమార్, టీచర్లు పాల్గొన్నారు.

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

తిమ్మాపూర్: మండలంలోని మన్నెంపల్లి ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఉపాధ్యాయులు సోమవారం బడిబాట కార్యక్రమం నిర్వహిచారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ స్కూళ్లలో వసతుల గూర్చి తల్లిదండ్రులకు వివరించారు. ఉచిత పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం, సుశిక్షితులైన ఉపాధ్యాయులతో విద్యాబోధన అందుతుందని, తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పార్థసారథి, ఇన్‌చార్జి హెచ్‌ఎం రామ్మోహన్, మనఊరు మనబడి పూర్వ విద్యార్థి రావుల శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యాయులు తిరుపతిగౌడ్, రాజయ్య, నరసింహస్వామి, హనుమంతరావు, సత్యనారాయణ, శివకుమార్, సునీత మేడం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


రామడుగు: తల్లిదండ్రులకు బడిబాట కరపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

రామడుగు: మండలంలోని మోతె, దత్తోజీపల్లి గ్రామాలలో రుద్రారం జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలకు పిల్లలను పంపించాలని తల్లిదండ్రులను కోరారు. బడిబాట కార్యక్రమం కరపత్రాలను తల్లిదండ్రులకు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేందర్, శ్రీనివాస్, రవీందర్, నల్లగొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న సొసైటీ పాలకవర్గం

మానకొండూర్: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మండలంలోని గట్టుదుద్దెనపల్లి విశాల సహకార పరపతి సంఘం ప్రధాన కార్యాలయం, గోదాం, షాపింగ్ కాంప్లెక్స్ నూతన భవన సముదాయాలకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు అనబేరి రాధాకిషన్‌రావు పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యేతో కలిసి కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. గత ప్రభుత్వం కేవలం రైతుబంధు ఇచ్చేదని, సబ్సిడీ పనిముట్లు అందజేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు రూ.15 వేలకు పెంచడంతోపాటు సబ్సిడీ పనిముట్లు అందజేయనుందని భరోసా ఇచ్చారు. ధాన్యం ఆరబెట్టుకునేందుకు అత్యాధునిక గోదాం నిర్మాణానికి తనవంతు సహాయం అందిస్తామన్నారు. జాతీయ రహదారి విస్తరణలో సంఘం స్థలాలు కోల్పోయి తక్కువ నష్టపరిహారం వచ్చిందని, ఎక్కువ నష్ట పరిహారం వచ్చేలా కృషి చేస్తానన్నారు. ఖరీఫ్ నుంచి రూ. 500 బోనస్ అందజేస్తామని పేర్కొన్నారు. రైతులు, నిరుద్యోగులను పేదలను మాయ చేసి నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చారని, కొన్ని పత్రికలు బీజేపీకి అనుకూలంగా కథనాలు రాశాయని అసహనం వ్యక్తం చేశారు. సొసైటీ లాభాల బాటలో నడిచేందుకు, రైతుల బాగు కోసం ఎప్పుడు ముందుంటానని అన్నారు. కార్యక్రమంలో సీఈవో, డైరెక్టర్లు, నాయకులు పాల్గొన్నారు.

### వ్యాయామంతో ఆరోగ్యం

తిమ్మాపూర్: వ్యాయామంతో ఆరోగ్యంగా ఉంటామని, రోజూ వ్యాయామానికి గంట సమయం కేటాయించాలని ఎమ్మెల్యే అన్నారు. మండలంలోని నుస్తులాపూర్‌లో ఎంపీటీసీ నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను ఎంపీటీసీ కొత్త తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకుడు, మాజీ సర్పంచ్ తుమ్మనపల్లి శ్రీనివాసరావు తో కలిసి ప్రారంభించారు. గ్రామస్తులు జిమ్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రమణారెడ్డి నాయకులు కొండలరావు, శ్రీనివాస్, రాజిరెడ్డి, తాజుద్దీన్ పాల్గొన్నారు

# బీజేపీ నాయకుల సంబరాలు


చిగురుమామిడి: స్వీట్ల పంపిణీలో బీజేపీ నాయకులు


కేశవపట్నంలో నాయకుల సంబరాలు

చిగురుమామిడి: కేంద్ర మంత్రిగా కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ ఆదివారం పదవీ ప్రమాణ స్వీకారం చేయడం పట్ల మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో సోమవారం బీజేపీ నాయకులు స్వీట్లు పంపిణీ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు పైడిపెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎంపీ ఎన్నికల్లో అన్ని గ్రామాల నుంచి బీజేపీకి మంచి మెజార్టీ వచ్చిందన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాడుపడే వ్యక్తి సంజయ్‌కుమార్ అని కొనియాడారు. మండల ఉపాధ్యక్షుడు కంది శంకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శంకరపట్నం: కేశవపట్నంలో నాయకులు సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షుడు అనిల్, తదితరులు ఉన్నారు.


వీణవంక: బండి సంజయ్‌తో నాయకులు

వీణవంక: మండలంలోని పలువురు బీజేపీ నాయకులు కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన బండి సంజయ్‌కుమార్‌ను న్యూఢిల్లీలో కలిసి సన్మానించారు. వీణవంక మండల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. బీజేపీ మండల అధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి, నరసింహారాజు, సంపత్‌రావు, శివరాత్రి శంకర్ తదితరులున్నారు.

### వసతులు కల్పించాకే వేలం నిర్వహించాలి


మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

గన్నేరువరం: మండల కేంద్రంలో దుకాణా సముదాయాలు, కూరగాయల వారసంతకు 12న అధికారులు నిర్వహించే వేలంపాటను అడ్డుకుంటామని సీపీఐ నాయకులు హెచ్చరించారు. గన్నేరువరంలో విలేకర్ల సమావేశంలో సోమవారం మాట్లాడారు. వ్యాపారులు, వినియోగదారులకు ఎలాంటి మౌలిక వసతులు కల్పించకుండానే వేలం ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. వేలం ద్వారా వచ్చే ఆదాయం ఉన్న శ్రద్ధ వసతులపై లేకపోవడం విడ్డూరంగా ఉందని, వసతులను కల్పించిన అనంతరం వేలం నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కాంతాల అంజిరెడ్డి, సహాయ కార్యదర్శి చొక్కాల శ్రీశైలం, బోయిని మల్లయ్య, గర్వకుర్తి శ్రీనివాస్, నయూమ్ భాస్కర్, గోపయ్య పాల్గొన్నారు.

# ‘మంత్రి పొన్నంపై తప్పుడు ప్రచారం మానుకోవాలి’

జమ్మికుంట: మంత్రి పొన్నం ప్రభాకర్‌పై ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు, తప్పుడు ప్రచారం మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు అన్నారు. సోమవారం పట్టణంలో మాట్లాడారు. ఉద్యమ నాయకుడు పొన్నంపై బురదజల్లే ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదని, పొన్నంను విమర్శించే స్థాయి కాదని హెచ్చరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సజ్జు, నాయకులు రాచపల్లి రమేశ్, దొగ్గల భాస్కర్, మాదారపు లింగారావు, శ్రీనివాస్,రవీందర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, ఎన్‌ఎస్ యూఐ నాయకులు సుధీర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

వీణవంక: మంత్రి పొన్నం ప్రభాకర్‌పై ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సిద్దపల్లి మహిపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని కిష్టంపేట గ్రామంలో మాట్లాడారు. బూడిద తరలింపులో మంత్రికి సంబంధం ఉందని కౌశిక్‌రెడ్డి మాట్లాడటం విడ్డూరంగా ఉందని,నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హితవు పలికారు.


సర్టిఫికెట్లు అందుకున్న చిన్నారులతో మాతంగి శంకర్, తదితరులు

### ఆత్మరక్షణకు కరాటే నేర్చుకోవాలి

తిమ్మాపూర్: విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, ఆత్మరక్షణకు కరాటే నేర్చుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సామాజిక కార్యకర్త మాతంగి శంకర్ అన్నారు. మండల కేంద్రంలో 45 రోజులుగా సొంత ఖర్చులతో స్వచ్ఛందంగా నిర్వహించిన వేసవి ఉచిత కరాటే శిక్షణ శిబిరం సోమవారంతో ముగిసింది. శిక్షణను పూర్తి చేసుకున్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. సుమారు 60 మందికి శిక్షణ ఇచ్చిన మాస్టర్ ఎలగందుల శ్రీనివాస్‌ను పలువురు అభినందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి, కోచ్ తక్కిటి శ్రీనివాస్‌రెడ్డి, మాధన వీరయ్య, కట్ట రాజేశం, దొనపాటి కొమల్ రెడ్డి, మాతంగి హరీశ్, బొర్ర శ్రీకాంత్, చెల్పూరి రమేశ్, మెడికల్ షాప్ శేఖర్, మాతంగి నారాయణ, మాధన అంజయ్య, మాతంగి సతీష్, కనకం స్వామి, చంటి తదితరులు పాల్గొన్నారు.

# పోటెత్తిన ప్రజా అభిమానం


క్యాంపు కార్యాలయంలో కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

సాక్షి నెట్‌వర్క్: మానకొండూర్ ఎమ్మెల్యే, కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను సోమవారం మానకొండూర్, హుజూరాబాద్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఎల్‌ఎండీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేశారు. అల్గునూర్ చౌరస్తా, నుస్తులాపూర్ గ్రామంలో ఎమ్మెల్యేకు భారీ గజమాలతో స్వాగతం పలికారు. మానకొండూర్‌లో ఎమ్మెల్యే నాయకులతో కలిసి కేక్‌కట్ చేశారు. చిగురుమామిడి మండలంలోని సుందరగిరి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో నాయకులు ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ప్రజా భవన్ కార్యాలయానికి అభిమానులు పోటెత్తారు. అనంతరం క్యాంపు ఆఫీసు వద్ద ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ–అనురాధ దంపతులు ప్రారంభించారు. ప్రముఖ గాయకుడు బుర్ర సతీశ్ రాసిన పాటను ఆవిష్కరించారు. పార్టీ ఆయా మండలాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.


మానకొండూర్‌లో కేక్ కట్‌చేస్తున్న ఎమ్మెల్యే


సైదాపూర్: కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


హుజూరాబాద్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు


శంకరపట్నం: కేశవపట్నంలో కేక్ కట్‌చేస్తున్న మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌గౌడ్


శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో కేక్‌కట్‌చేస్తున్న పార్టీ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి


గుండ్లపల్లిలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీనాథ్‌రెడ్డి, నాయకులు